## జిల్లా అభివృద్ధి సూచికలు మెరుగుపరచాలి

### కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సూచికలు (Key Performance Indicators -- KPIs) లో జిల్లా పలు విభాగాల్లో వెనుకబడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు, మహిళా, శిశు సంక్షేమ, పోలీసు, ఫిషరీస్, పశుసంవర్ధక, ఉద్యాన శాఖలు తమ ప్రగతిని గణనీయంగా మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా గ్రోత్ రేట్‌ను పెంచి ముందువరుసలో నిలపడం లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు ప్రతి శాఖ కూడా క్షేత్రస్థాయిలో నిజమైన, రియలిస్టిక్ డేటా సిద్ధం చేయాలని ఆదేశించారు. అవగాహన లోపంతో తప్పుడు లేదా అస్పష్ట డేటా నమోదు చేయడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఆయా శాఖలు తమ పరిధిలో సమీక్షలు, టెలికాన్ఫరెన్సులు నిర్వహించి సిబ్బందిలో అవగాహన పెంచాలని సూచించారు. లక్ష్యాలు, పురోగతి, ఫీల్డ్ డేటా నాణ్యతపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి సీపీఓ బాలాజీ పాల్గొన్నారు.



# విలువలతో కూడిన విద్య అత్యంత ముఖ్యం

### – మెగా పేరెంట్, టీచర్ మీట్‌లో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-గంట్యాడ: కేజీబీవీలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ మీట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ విద్యలో విలువలు, హోలిస్టిక్ డెవలప్మెంట్ అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పాఠశాలలు సమర్థంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని బట్టి ఎబిసిడి గ్రేడులుగా విభజించినపుడు, సి-డి గ్రేడుల్లో ఉన్న విద్యార్థులు కొంతమంది మాత్రమే కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడి ఉంటున్నారని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు పేరెంట్స్ ప్రోత్సాహంతో వారు సులభంగా ఏ-బి గ్రేడ్లకు చేరుకోవచ్చని తెలిపారు. వెనుకబడిన సబ్జెక్టులను గుర్తించి మెరుగుపరచుకోవడం ద్వారా 100% ఫలితాలు సాధించడం పూర్తిగా సాధ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. 1990లలో ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో భారత్ ముందుండడంతో అనేక మంది దేశవిదేశాల్లో స్థిరపడగలిగారని గుర్తుచేస్తూ, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలకు చేరాలని ఆకాంక్షించారు.ముందుగా కలెక్టర్ విద్యా ర్థుల స్థితిగతులను వారి తల్లిదండ్రులకు వివరించారు. తరగతి గదులను పరిశీలించి లాబొరేటరీ పరిశీలించారు. అంతేకాకుండా కొన్ని కెమికల్స్ ని చూపించి వాటి శాస్త్రీయ నామాలను విద్యార్థుల నుండి రాబట్టారు. సమావేశంలో భాగంగా పాల్గొన్న విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానం ఇచ్చి వారిలో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపారు. డీఈఓ మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్, టీచర్ మీట్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు చదువుతున్నారంటే, ఉపాధ్యాయులు బోధిస్తున్నారంటే సరిపోదని, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల అభ్యాసానికి కీలకం అని అన్నారు. విద్యార్థుల లోపాలు గుర్తించడం, వారి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించడం కోసం ఈ మీట్ ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. విద్యతోనే జీవితంలో మార్పు వస్తుందని, విలువలు పెరుగుతాయని, పిల్లలే మన అసలు ఆస్తి కాబట్టి దేశ సంపదను పెంచేలా వారు రాణించాలని

## మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నం

### యువకుడిపై నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో కేసు

### సారిపల్లి టిడ్కో కాలనీలో 2న చోటుచేసుకున్న ఘటన

విశాలాంధ్ర-నెల్లిమర్ల/విజయనగరంటౌన్: విజయనగరం పరిధిలోని బీసీ కాలనీకి చెందిన ఓ మైనర్ బాలికపై అయ్యన్నపేట ఎల్ ఐ జీ నగర్ కాలనీకి చెందిన ఓ యువకుడు లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాలిక ప్రతిఘటించడంతో నదరు యువకుడు పరారయ్యాడు. నెల్లిమర్ల మండలం సారిపల్లి పరిధిలోని టిడ్కో కాలనీలో ఈ నెల 2వ తేదీన ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా. విజయనగరం బీసీ కాలనీకి చెందిన 17 ఏళ్ల అమ్మాయిని అయ్యన్నపేట ప్రాంతం ఎల్ఐజీ నగర్ కాలనీకి చెందిన ఓ యువకుడు స్థానిక డీమార్ట్ సమీపంలో ఈ నెల 2న తన బైక్‌పై ఎక్కించుకున్నాడు. ముందుగా తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ్నుంచి నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామ పరిధిలో ఉన్న టిడ్కో గృహాల వద్దకు వెళ్లారు. నదరు కాలనీలో ఖాళీగా ఉన్న ఓ ఇంట్లోకి బాలికను తీసుకెళ్లాడు. అక్కడ నదరు బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాలిక ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. నెల్లిమర్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నదరు యువకుడిపై కేసు నమోదు చేసినట్లు నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

### సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన కోళ్ళ

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో గల క్యాంప్ కార్యాలయంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర కార్పొరేషన్ కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ కూడా ఎమ్మెల్యేతో ఉన్నారు. ఎమ్మెల్యే లలిత కుమారి ఎస్.కోట నియోజకవర్గంలో ఎదురవుతున్న పలు సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తక్షణ చర్యలు అవసరమైన అంశాలపై సమగ్రంగా ముఖ్యమంత్రికి వినతి పత్రాలను అందించారు.ముఖ్యంగా త్రాగునీటి సమస్య పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రోడ్ల ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై సీఎం వెంటనే స్పందించాలని కోరారు.నియోజకవర్గ అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొంటూ, సమస్యల పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇటీవల తుఫాన్ బాధితుల పట్ల చూపిన సేవా కార్యక్రమాలు, సహాయక చర్యల్లో చురుకైన పాత్ర పోషించినందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఎమ్మెల్యే లలిత కుమారిని అభినందించినట్లు సమాచారం.ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజల కోసం మరింత శ్రమిస్తే ప్రజాదరణ ఇంకా పెరుగుతుందని సీఎం.సూచించారని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు.

# పిటిఎం లను రాజకీయ ప్రచార వేదికలుగా మార్చొద్దు

### – మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను రాజకీయ వేదికలుగా మార్చొద్దు

### – ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పిటిఎం సమావేశాలను రాజకీయ వేదికలుగా మార్చొద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలలో పాల్గొనాలని తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. అధికారిక కార్యక్రమాలలో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ ప్రభుత్వ కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమే ఇందుకునిదర్శనం అన్నారు పాఠశాల అకాడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైనది కాదని మండిపడ్డారు. విద్యా కమిటీలు తల్లిదండ్రులు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలన్నారు.. బయట వ్యక్తులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలలోకి ప్రవేశించరాదని ఒక పక్కన జీవో ఇచ్చి మరో పక్కన తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి జరిగే సమావేశాలలో పాల్గొనమని చెప్పడం ప్రభుత్వ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. విద్యాసంస్థలలో బయట వ్యక్తులు ప్రవేశించకూడదని విద్యార్థి సంఘాలను నిషేధిస్తూ జారీ చేయడానికి రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ నిరసించిన ప్రభుత్వం తన మొండి వైఖరి కొనసాగిస్తున్నదని మరోపక్క తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి వెళ్ళండి అని ప్రకటించడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంగా విద్యాసంస్థల్లో ప్రవేశానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ఉప్పటికైనా సర్కులర్ ఇవ్వాలని లేని పక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా చొరవ చూపాలి

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా చొరవచూపాలని సచివాలయ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుధ్య విధానాన్ని గమనించారు. 10వ నెంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అన్న క్యాంటీన్ పరిశీలించారు. ముందుగా పారిశుద్ధ్య పనితీరును గమనించారు.పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఇంటింటి చెత్తసేకరణలో నిల్వ లేకుండా చూడాలని సూచించారు. నిర్ణీత సమయానికి విధులకు హాజరై పనులు ముగించుకోవాలి అని చెప్పారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని, స్వచ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రజలలో మరింత అవగాహన తీసుకురావాలని చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆహారం వంటి విషయాలు, పారిశుధ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## సరైన పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ సీతారాం హెచ్చరిక

విశాలాంధ్ర-మెంటాడ: స్థానికంగా నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేకుండా రహదారులపై వాహనాలు నడపడం పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు ఆంధ్ర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. సీతారాం హెచ్చరించారు. శుక్రవారం రాబంద కి వెళ్లె రహదారి లో ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా రహదారులపై వాహన తనిఖీలు చేపట్టి పలువురు డ్రైవర్లను అవి పత్రాలు పరిశీలించారు. ఎస్ఐ సీతారాం మాట్లాడుతూవాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ తదితర న్యాయపరమైన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉండాలని తెలిపారు. పత్రాలు లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యమైన డ్రైవింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.ప్రజల భద్రత కోసం నిర్వహిస్తున్న ఈ తనిఖీలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్ఐ సీతారాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత

### ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బాడంగి: ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించడమే మొదటి ప్రాధాన్యత ఇస్తానని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి తాను అనునిత్యం కోటలో అందుబాటులో ఉంటానని, అయినప్పటికీ ఇలా మండల హెడ్ క్వార్టర్‌లలో అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించడం వలన కొన్ని సమస్యలను తొందరగా పరిష్కరించవచ్చునని అన్నారు.ఈరోజు గ్రీవెన్స్ లో 60 అర్జీలు వచ్చాయని వాటిని పిజిఆర్ఎస్ వెబ్సైట్ లో అప్లోడ్ చేసి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరిస్తామని అన్నారు.ఏదో మొక్కుబడిగా గ్రీవెన్స్ పెట్టి వెళ్ళిపోవడం కాకుండా, ఈరోజు వచ్చిన అర్జీల గురించి అధికారులతో రివ్యూ నిర్వహిస్తానని తెలిపారు.. అందుకు అధికారులు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ రాజు, సింగిల్ విండో ప్రెసిడెంట్, తాసిల్దార్ వరప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబు, తోపాటు వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చి భూముల్లో అడుగుపెట్టండి..

### 532ఎకరాల్లో గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుపై గిరిజనుల ఆందోళన

### అప్పన్నదొరపాలెంలో ఎమ్మెల్యేను నిలదీత..గ్రామసభ రసాభాసా..

విశాలాంధ్ర-కొత్తవలస: 11ఏళ్ల క్రితం సుమారు 526ఎకరాల్లో కేంద్ర గిరిజన యూనివర్సిటీ కొత్తవలస మండలం, రెల్లి రెవిన్యూ పరిధి అప్పన్నదొరపాలెంలో ఏర్పాటుచేస్తామని ఆనాటి అధికారులు, ప్రజా ప్రతినిధుల నమ్మబలికితేనే తాను సాగులో ఉన్న భూములను ప్రభుత్వానికి ఇచ్చామని... ఆతరువాత పోలీస్ గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ అంటూ మోసగించారని.. భూములు కోల్పోయిన రైతులకు కనీసం ప్రభుత్వం నెరవేరుస్తామన్న హామీలను నేటికీ ఇవ్వకపోవడం సమంజసమా అంటూ అప్పన్నదొరపాలెం గిరిజనులు ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారితో పాటూ రెవిన్యూ అధికారులను సైతం నిలదీశారు. కొత్తవలస ఇంచార్జి తహసీల్దార్ పి.సునీత ఆధ్వర్యంలో గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా సభనుద్దేశించి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మాట్లాడుతూ సర్వే నంబరు 1-8లో పూర్తిస్థాయిలో గతంలో సేకరించిన సుమారు 532 ఎకరాల్లో పోలీస్ గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకుగానూ నిర్ణయించిందని ఇందుకుగానూ రైతులు, గ్రామ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గిరిజన వర్సిటీ పేరుతో అనాడు మీ సాక్షిగానే గిరిజన రైతులకు జీవనాధారమైన, సాగులో ఉన్న సుమారు 511ఎకరాల విస్తీర్ణంలోని జీడి, మామిడి తోటలను 7అంశాలతో కూడిన హామీలతో తమనుండి తీసుకున్నారని, నేటికీ వాటి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 178మంది రైతుల నుండి కేవలం 179.13ఎకరాల విస్తీర్ణం మాత్రమే నంటూ అప్పటి అధికారులు గిరిజనుల్ని మోసగించి తప్పుడు నివేదికలిచ్చారని ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రధానంగా భూమికి బదులు భూమిని ఇచ్చి వాటికి అటుకుబడి పట్టాలు మంజూరు చేయడంతో పాటు తోటల సాగుకు సహకారం, నష్టపోయిన చెట్లకు పరిహారం, ఇళ్ళ స్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మిస్తామని, అర్హతకలిగిన వారికి ఉద్యోగాలు, యువతకు ఉపాధి కల్పన, గ్రామాభివృద్ధి వంటి గత హామీలను నెరవేర్చిన తరువాతే భూముల్లోకి అడుగుపెట్టండంటూ గిరిజనులు ఒక్కసారిగా సభలో భావోద్వేగానికి గురయ్యారు. పాలకులు, అధికారులు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరకపోవడంతో తమ జీవనశైలిలో ఎటువంటి మార్పు లేదని, వందలకు పైగా సాగులో ఉన్న భూములను కోల్పోయి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, గిరిజనులపై ప్రభుత్వాలకు ఇంతటి చిన్నచూపా అంటూ బాధిత రైతులు కన్నీరుమున్నీరయ్యారు. 11ఏళ్లుగా ఆశతో నిరీక్షించి విసిగిపోయిన గిరిజనులు గ్రేహౌండ్స్ ఏర్పాటుకు సహకరించమని గ్రామసభలో తెగేసి చెప్పారు దీంతో సభలో కాసేపు ఉద్రిక్త పరిస్థితి ఎదురై రసాభాసాగా మారింది. సిఐ షణ్ముఖరావు నేతృత్వంలో పోలీసులుగాలు సభాస్థలంలో బందోబస్తు నిర్వహించి ఆందోళన కారుల్ని అదుపు చేసారు. నాడు ఇప్పటి హామీలన్నీ నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కచ్చితంగా రైతులకు న్యాయం చేసిన తరువాతే భూముల్లో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే లలితకుమారి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా సభలో కొందరు వినిపించుకోకపోవడంతో హోమ్ మంత్రి కార్యక్రమం ఉందంటూ ఎమ్మెల్యే అక్కడినుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములమ్మ, ఉప సర్పంచ్ అప్పయ్య, ఎంపీటీసీ ఉగ్గిన గురునాజ్, టీడీపి నాయకులు కోళ్ళ శ్రీను, కోరుపోలు అప్పారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యధిక బకాయితో ఇంటి పన్ను చెల్లించిన పిడుగు సతీష్ : కమిషనర్ శ్రీనివాసరావుపి

విశాలాంధ్ర-రాజాం: రాజాం పురపాలక సంఘం పరిధిలో సత్యనారాయణపురం సచివాలయం తెలగ వీధికి చెందిన పిడుగు సతీష్ అనే వ్యక్తి మున్సిపల్ పన్నుల బకాయిగా ఉన్న రూ. 2,36,222లను గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి నేరుగా చెల్లించారు. పట్టణంలో అత్యధిక బకాయి పన్ను చెల్లించిన వారిలో సతీష్ ఒకరని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కె. శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగం అందుకుంటాయని అధికారులు వెల్లడించారు.పన్ను చెల్లింపు విషయంలో ప్రజల్లో ఉన్న అవగాహన పెరుగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను కొనసాగించేందుకు పన్నుల వసూళ్లు ఎంతగానో అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. పట్టణంలో ఇంకా ఎవరికి పన్ను, నీటి పన్ను బకాయిగా ఉన్న వారు వెంటనే చెల్లించి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు.

## రైల్వే ఆర్ఓబి నిర్మాణానికి ఆర్డీవో స్థల పరిశీలన

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి నిర్మాణానికి బుధవారం బొబ్బిలి ఆర్డీఓ రామ్మోహనరావు, రైల్వే శాఖ ఇంజనీర్లతో కలిసి స్థల పరిశీలన చేశారు. కోమటిపల్లి, గజపతినగరం రైల్వే లైన్ల మధ్య ఉన్న ఎల్ సి ఆర్.వి 323 పరిశీలించారు. ఆర్ఓబి నిర్మాణం పూర్తయిన తర్వాత లెవెల్ క్రాసింగ్ మూసివేతకు సంబంధించి గ్రామస్తుల అంగీకారం కోసం స్థానికులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిరణ్,టిడిపి నాయకులు పి. కేశవరావు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అందులో భాగంగానే వికలాంగ ప్రతిభావంతులకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బేబి నాయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున 7 వరాలను ప్రకటించడంతో ఈ సందర్భంగా శుక్రవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె. కె.రంగారావు (బేబీ నాయన) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి బీమల రాంబాబు బొబ్బిలి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భవన, లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన అవసరం



విశాలాంధ్ర-విజయనగరం: భవన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం పట్ల ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్,ప్రణాళిక కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయనగరం బొబ్బిలి నుండి వచ్చిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తో క్రమబద్ధీకరణ పథకం అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ చాముండి లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సందేహాలను నివృత్తి చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ, లేఅవుట్ క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రణాళిక కార్యదర్శులు, సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ మరింత కృషి చేయాలని చెప్పారు. ఎల్.ఆర్.ఎస్., బి.పి.ఎస్ దరఖాస్తులు ఎక్కువగా వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కూడా చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) ప్రణాళిక అధికారి వాణి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, డిటిసిపిఓ కార్యాలయ తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్యంలో గోదావరి పాఠశాల విద్యార్థుల ప్రఖ్యాతి

విశాలాంధ్ర-గరివిడి: భారతీయ సాంప్రదాయ నృత్య కళకు వన్నె తెచ్చేలా గోదావరి పాఠశాల విద్యార్థులు భరతనాట్యంలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. నెల్లూరులో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్య పోటీల్లో పెద్దింటి శరణ్య (7వ తరగతి), కె. దివ్యశ్రీ (6వ తరగతి) ప్రావీణ్యం పొందారు. వారి అత్యుత్తమ నాట్య ప్రదర్శనలను గుర్తించిన నిర్వాహకులు "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్", "జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం కల్పించడంతో పాటు "నృత్య శిఖామణి" అవార్డు ప్రదానం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన కార్యదర్శి %c% ప్రధానోపాధ్యాయులు శ్రీ బలిజిపల్లి రవి విద్యార్థులను అభినందించారు. భరతనాట్యం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ కళను భావితరాలకు అందించేందుకు ఇలాంటి ప్రతిభావంతుల బాధ్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు.

## గాంధీ పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణంలో ఉన్న గాంధీ పార్కును మహర్దశ పట్టనుంది. పంచాయితీ నిధులతో చేపట్టనున్న ఈ పార్కు అభివృద్ధి పనులకు సర్పంచ్ గనివాడ సంతోషి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజల జీవనశైలిలో భాగం కావాలని, ఇందుకు పార్కులు కీలకమని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ గనివాడ సంతోషి చొరవను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ నంది సోమేశ్వరరావు , వైస్ ఎంపీపీ, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, ఎంపీటీసీలు, పీఆర్ జేఈ రమణారావు, మరియు పంచాయితీ ఈఓ పాల్గొన్నారు.

## కొనాడ జంక్షన్‌లో 'క్యూబ్ ఫాషన్స్' ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూసపాటిరేగ: శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి శుక్రవారం పూసపాటిరేగ మండలం కొనాడ జంక్షన్ వద్దకొల్లుశెట్టి లైలా, మురళి ధర్ ఏర్పాటు చేసిన క్యూబ్ ఫాషన్స్ షాపు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగంలోకి దిగాలి, చిన్న వ్యాపారాలు ప్రారంభించి పదిమందికి ఉపాధి ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. నెల్లిమర్ల యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రతి అడుగులో తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కూడా యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.కొనాడ వంటి వాణిజ్య కేంద్రాల్లో కొత్త దుకాణాలు, చిన్న పరిశ్రమలు స్థాపన అవుతున్నాయంటే అది స్థానికులకు ఉపాధి పెంపుకు పెద్ద దోహదం చేస్తుందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్త అఖిలుని, ధైర్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలోని ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు.

## విద్యుత్ షాక్‌కు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామ సమీపంలో ఇసుకలోడు పట్టిన అనంతరం ట్రాక్టర్ పైకి ఎక్కి ఇసుక సదు ను చేస్తుండగా దగ్గరలో ఉన్న విద్యుత్ వైర్ తగలడంతో గంట్యాడ మండలం బుడతనాపల్లి గ్రామానికి చెందిన కొర్నాన అప్పలనాయుడు అనే వ్యక్తి మృతి చెందినట్లు గజపతినగరం ఎస్సై కే. కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలిపారు. తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అదితి ముందడుగు

### క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహణ

విశాలాంధ్ర-విజయనగరం, ఫోర్ట్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు విజయ నగరం నియోజకవర్గ ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల వినతులను ఆమె స్వీకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వీటిపై త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అదితి హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షి స్తామని ఆమె ధృవీకరించారు ప్రజల్లో నమ్మకం పెంచుతోంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఫుంటా రవి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కోదండరాం, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో దాసన్నపేట గొల్ల వీధి కి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు..టూ టౌన్ పోలీసులు కథనం ప్రకారం పట్టణంలో దాసన్నపేట గొల్ల వీధిలో కోరాడ శ్రీనివాసరావు నివాస ఉంటున్నారు .కోరాడ శ్రీనివాసరావు కోరాడ వీరేంద్ర (25) చిన్న కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కోరాడ శ్రీనివాసరావుకు మూడవ సంతానంగా కోరాడ వీరేంద్ర ఉన్నాడు వీరేంద్ర పట్టణంలోని ఓ ప్రైవేట్ షాపులో క్యాషియర్ పని చేస్తున్నాడు. గొల్లవీధి చెందిన ఇంటికి సమీపంలో ఉన్న ఒక యువతిని ప్రేమించాడు. పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులకు తెలిపాడు.ఇద్దరు అక్కలకు పెళ్లి అయ్యాక ప్రేమించిన అమ్మాయి తో పెళ్లి చేస్తామని తల్లిదండ్రులు ఆ యువకుడికి తెలిపారు. అదే విషయాన్ని ఆ యువత తల్లిదండ్రులకు కూడా వీరేంద్ర కుటుంబ సభ్యులు తెలిపారు. ఏమయిందో ఏమోగాని గురువారం రాత్రి 10 గంటలకు భోజనం చేసి మేడపైన రూములో పడుకోడానికి వెళ్లాడు. ఉదయం తన స్నేహితుడు వచ్చి తలుపు కొట్టినా లేవలేదు. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు స్నేహితుడు పక్క మేడ పైనుంచి గదిలోకి చూశారు. ఫ్యాన్ కు చీర తో ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు .పోలీసులకు సమాచారం అందించడంతో స్థలానికి విజయనగరం టూ టౌన్ ఎస్ఐ ఎన్ కె వ్యాస్ ?మృతి ఆత్మహత్య మృతి గల కారణాలను తెలుసుకున్నారు. మృ తదేహాన్ని పోస్టుమార్టం జిల్లా సర్వజన ఆస్పత్రికి తరలించారు మృతుడు తండ్రి.శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయనగరం టూ టౌన్ సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటర్ల వివరాల ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

విశాలాంధ్ర -విజయనగరం : 2002లో నమోదైన ఓటర్లను 2005 సంవత్సరంతో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ (సర్) విధానం ద్వారా ఓటర్ల వివరాలు సరిపోల్చే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఆయా ఓటర్ల వివరాలు సరిపోల్చాలన్నారు. వాస్తవానికి విజయనగరం నియోజకవర్గం ఈ విధానం అమలు లో వెనుకబడి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ ద్వారా ఎటువంటి అవకతవకులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసే అవకాశం ఉందని అన్నారు.

## జీవ వైవిద్యంతో నేల ఆరోగ్యం

విశాలాంధ్ర - వేపాడ: ప్రపంచ నేల దినోత్సవం 2025ను హెల్తి సాయిల్ ఫర్ హెల్త్ సిటీస్ అనే నినాదంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సోమపురం,ఓబలయ్యపాలెం గ్రామాలలో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా రైతులు పెసర, మినుము వంటి పంటల్లో అమలుచేస్తున్న ఏకపంట విధానానికి బదులుగా వలు పంటల పద్ధతిలను తీసుకువచ్చేలా సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ రీజనల్ అధికారి ప్రకాష్, సీఎస్ఇ వెంకటరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## దుకాణాలకు వేలంపాట

విశాలాంధ్ర -విజయనగరం : స్థానిక జనతా బజార్, మయూరి ఎత్తి బ్రిడ్జి వద్దనున్న దుకాణాలకు శుక్రవారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో వేలంపాట జరిగింది. జనతా బజార్లో రెండు దుకాణాలు, మయూరి ఎత్తు బ్రిడ్జి వద్దనున్న దుకాణసముదాయాన్ని పాటదారులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మాట్లాడుతూ జనతా బజార్ లో రెండు దుకాణాలు, ఎత్తు బ్రిడ్జి వద్దనున్న దుకాణ సముదాయాన్ని జరిగిన బహిరంగ వేలం పాటలో పలువురు పాల్గొన్నారు. అలాగే క్రమం తప్పకుండా నెలవారీ అద్దెలను చెల్లించాలని చెప్పారు. నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న దుకాణాల దీరెకాల బకాయిలను ఉపేక్షించబోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్,భారతి పాల్గొన్నారు.

## శత శాతం ప్రకృతి వ్యవసాయమే లక్ష్యం కావాలి

### డిపిఎం ఆనందరావు

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మండల సమాఖ్యలో ఏపీ సిఆన్ అఫ్, అగ్రికల్చర్ అండ్ వెలుగు డిపార్ట్మెంట్స్ మధ్య ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు తీసుకొని వెళ్ళడానికి కన్వెర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఏపీ ఆన్అఫ్‌సి జిల్లా అధికారి డిపిఎం ఆనందరావు మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయం శత శాతం పూర్తి చెయ్యాలంటే అది మహిళా సంఘాలతోనే సాధ్యం అవుతుందని, ప్రతిఒక్క మహిళా భాద్యత తీసుకొని గ్రామంలో వున్నా రైతులందరికీ ప్రకృతి వ్యవసాయ లాభలను చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేవిదంగా రైతులందరు ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకొని వచ్చి ప్రజల ఆరోగ్యం, అలాగే భూమి ఆరోగ్యం తో పాటు భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ సూర్యకుమారి, ఏపీ సీఎంఎఫ్ మహిళా సంఘాలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్లాంని ట్రైనింగ్ సెంటర్‌గా తీర్చిదిద్దాలి: డీడీఓ హేమ సుందర్

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో తడి చెత్త పొడి చెత్త నిల్వల కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చీపురుపల్లి డీడీఓ కే.హేమ సుందర్ అన్నారు. శుక్రవారం కర్లాం గ్రామపంచాయతీలో గల తడి చెత్త పొడి చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గ్రామాలలో వీధుల వారీగా సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత నిల్వలను వేరుచేసి సంపద తయారీ కేంద్రాలుగా మార్చాలని ఆయన కోరారు. ఇటీవల వ్యాప్తి చెందుతున్న స్క్రబ్ టైఫస్ గ్రామాలలో ప్రభల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రత్యేకించి ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది గ్రామాలలో జ్వరాలపైన సర్వే జరిపి పరీక్షలు నిర్వహించాలన్నారు. అదే విధముగా గ్రామాలలో ఎక్కడ చెత్త నిల్వలు పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ పాలకవర్గం సిబ్బందిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, స్థానిక సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - లక్కవరపుకోట: స్థానికమండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లక్కవరపుకోట మండలానికి చెందిన యావన్మంది ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక నిర్వహిస్తున్నామని శుక్రవారం ఎంపీడీవో ఎస్.అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ ప్రజా సమస్య పరిష్కార వేదికకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరవుతారని ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం కానీ సమస్య ఏమున్నా నేడు నిర్వహించబోవు పరిష్కార వేదికలో తెలియజేసుకునే పరిష్కారం చేసుకుంటారని మండల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## తహాశీల్దార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లం మండలం కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాములవలస సర్పంచ్ చప్ప ఈశ్వరరావు, వి.చిన్నపేట సర్పంచ్ చప్ప ఈశ్వరరావు, ఎక్స్ సర్పంచ్ చింత ఆదినారాయణ, పలువురు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలపై అవగాహన

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి స్క్రబ్ టైఫాష్ వ్యాధి లక్షణాలు గురించి మాట్లాడుతూ స్క్రీబ్ టైఫాష్ అనగా మైట్స్ (చిగుర్లు ) అనే చిన్న పురుగులు కరిచినప్పుడు వచ్చే వ్యాధి అన్నారు. లక్షణాలు త్వరగా గుర్తిస్తే చికిత్స సులభం అన్నారు. అకస్మాత్తుగా వచ్చే జ్వరం, తలనొప్పిగా ఉండడం శరీరం నొప్పులు, అలసట కళ్ళలో ఎర్ర బడటం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, వాంతులు, పొట్టల్లో ఇబ్బంది,కాటు వచ్చిన చోట చిన్న నల్లమచ్చ గాయం లాంటి బొట్టు అని, సాధారణంగా నొప్పి ఉండదన్నారు. మొదట్లో స్క్రబ్ టైఫాస్ పురుగు కుట్టిన వెంటనే గుర్తించి దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ఎడల ఈ వ్యాధి నయం అవుతుందన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం: నగరంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజారోగ్య సిబ్బందికి, కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి వలు సూచనలు చేశారు. స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ముఖ్యంగా తుప్పలు, వ్యర్థాలు, చెత్తకుప్పలు లేకుండా యుద్ధ ప్రాతి పదికన పరిశుభ్రపరచాలన్నారు. ప్రత్యేక బృందాలతో పారిశుధ్య విధానాలను మెరుగు పరచాలన్నారు. ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలన్నారు. ప్రజారోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆయాలు, ఆశా వర్కర్లు బృందాలుగా ఏర్పడి ప్రజలలో అవగాహన కల్పిస్తూనే పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. అనుమానిత కేసులు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేపిడ్ పరీక్షలు చేయిం చాలని, 60 నుండి 70 శాతం పాజిటివ్ కేసుగా నిర్ధారణ అయితే తక్షణమే జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగిని తరలించాలన్నారు. నగరంలో స్క్రబ్ టైఫస్ కేసు ఒక్కటి కూడా నమోదు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా పరిగణించాలని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు

### సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు

విశాలాంధ్ర - రామభద్రపురం: మండల కేంద్రం మేజర్ పంచాయతీ రామభద్రపురంలో పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కనీసం పంచాయతీ ఈఓకు కూడా తెలియపర్చకుండా విధులకు గైర్హాజరు కావడం, పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్య ధోరణితో ప్రవర్తిస్తూ దళిత సర్పంచ్ అయినందున నన్ను కూడా అవమాన పరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరమని స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ పి.సూర్యారావుతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021లో పాలకవర్గం ఏర్పడిన తర్వాత అప్పటి నుండి ఉన్న 4వేల రూపాయల వేతనాన్ని దవదపాలుగా పెంచుతూ ప్రస్తుతం 9,800 రూపాయిలు వేతనం చెల్లిస్తున్నామని, వారిపై పనిభారం పడకుండా పారిశుద్ధ్య కార్మికులను కూడా మరో ముగ్గురిని నియమించామని తెలిపారు. ఇద్దరు రెగ్యులర్ కార్మికులు, 15మంది కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి తగిన వనరులు, సామాగ్రి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి అందిస్తున్నామని తెలిపారు. వారు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ,ప్రజల దగ్గర కూడా చాలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్యం,పారిశుద్ధ్య నిర్వహణ కోసం పాలకవర్గం వారిని కొనసాగిస్తుందని అన్నారు.ప్రతీ నెల రమారమీ ప్రతీ ఒక్కరూ నెలకి ఎనిమిది నుండి పది రోజుల పాటు ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతూ పూర్తి వేతనాలను డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. పంచాయితీ పన్నులు సక్రమంగా వసూలు కాకపోయినా,జనరల్ ఫండ్స్ నుండి వారి వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని అన్నారు. సరిగా విధులను నిర్వహించే వారిని పంచాయితీకి నియమించాలని కాంట్రాక్టర్‌కు, ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్న 15మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## చలికాలంలో గొర్రె, మేకలను సంరక్షించుకోవాలి

### పశువైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి

విశాలాంధ్ర - వేపాడ : చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గొర్రెలు, మేకల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌లో చలి, తేమ, పచ్చ గడ్డి లభ్యత తగ్గడం వంటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతుండటంతో యాజమాన్యం మరింత శ్రద్ధతో వ్యవహరిం చాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. చలిగాలులు, వాన, మంచు ప్రభావం నుంచి రక్షించేందుకు గొర్రెలు-మేకల కొట్టాలు బిగుసుగా ఉండాలని సూచించారు. నేల తడి పడకుండా పొడిగా ఉంచడం, పాదాల వ్యాధులు రాకుండా చూసుకోవడం, ఎండుగడ్డి-వరిపొట్టు వంటి లిట్టర్‌ను 4-6 అంగుళాల మందంతో పరచడం ముఖ్యమని అధికారులు తెలియజేశారు. చలిలో శరీరం ఎక్కువ శక్తి వినియోగించేందున అధిక శక్తి కలిగిన కాంసంట్రేట్ ఫీడ్ ఇవ్వాలని, పచ్చగడ్డి కొరతను ఎండుగడ్డి, సైలేజ్‌తో భర్తీ చేయాలని సూచించారు. చలికాలం ప్రారంభానికి ముందే టీకాలు, డీవార్మింగ్ చేయించుకోవడం వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.జ్వరం, దగ్గు, ముక్కు కారడం వంటి లక్షణాలు గమనించిన వెంటనే పశు వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. నవజాత పిల్లలు చలి ప్రభావానికి ఎక్కువగా గురవుతుండటంతో వాటిని తల్లి దగ్గర వెచ్చగా ఉంచడం, అవసరమైతే షెడ్‌లో లైట్లు లేదా హీటర్లను వినియోగించడం మంచిదని అధికారులు సూచించారు. ఉదయం తీవ్రమైన చలి, సాయంత్రం చల్లని గాలులు ఉన్న సమయాల్లో మేతకు పంపడం మానుకుని, మధ్యాహ్నం వేడిగా ఉన్న సమయంలోనే బయటకు పంపాలని సూచించారు.

## ఈ ప్రహరీ... నా రాజ్యం...నా ఆస్థానం...

విశాలాంధ్ర - వేపాడ : మండల పరిషత్ కార్యాలయం ప్రహరి గోడపై ఓ శునకం విచిత్రంగా సింహాసనం అధిరోహించిన దృశ్యం శుక్రువారం చూసిన వారిని నవ్వుల్లో ముంచింది. ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయాలకు వచ్చే సిబ్బంది, ప్రజలను పై నుంచి గర్వంగా తిలకిస్తూ 'ఈ ప్రహరీ గోడే నా రాజ్యం నా అస్తానము' అన్నట్టుగా కూర్చున్న శునకం ఆకట్టుకుంది. ఉదయం నుంచే కార్యాలయం ప్రహరి గోడపైకి ఎక్కి సేదతీరుతున్న ఆ శునకం, ఎవరొస్తున్నా, ఎవరెళ్లినా ఒక్కసారి కన్నెత్తి చూసి మళ్లీ తన సింహాసన విశ్రాంతిలో మునిగిపోయాడు. ఏ మాత్రం భయపడకుండా నన్నెవరేమంటారులే.. అన్న ధైర్యంతో కూర్చున్న తీరు కార్యాలయ సిబ్బందిని, దారిన వెళ్లే ప్రజలను చిరునవ్వులు చిందించేలా చేసింది. అధికారుల రాకపోకలు, కార్యాలయ ఆవరణలో సంచారం, రోడ్డు రద్దీ అన్నీ జరుగుతుండగా ఈ శునక 'మహారాజు' మాత్రం తన రాజ్యానికి వచ్చిన అతిథుల్లా వారిని పరిశీలిస్తున్నట్లు కనిపించింది. కొందరు ఉద్యోగులు దీన్ని చూసి ఇదే నిజమైన వాచ్‌డాగ్ సార్ అంటూ సరదాగా నవ్వుల వ్యాఖ్యలు చేసుకున్నారు.ప్రహరి గోడపై ఈ అప్రయత్న సింహాసనారోహణ తీరు, మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన వారందరికీ వినోదాన్ని పంచింది.

## శ్మశాన వాటిక రహదారి మార్గం సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - లక్కవరపుకోట: నియోజకవర్గంలోని కొత్తవలస పట్టణంలో గల 250 పైగా దూదేకుల కుటుంబాలు నివసిస్తున్నాయని వీరికి సంబంధించిన ఖబర్ స్థాని(స్మశాన వాటిక) అయితే ఉంది కానీ రాకపోకలకు సరైన దారి లేక మురికి కాలువ గుండా వెళ్లి అత్యంత ప్రమాదకర స్థితిలో దహన సంస్కారాలు చేయవలసి వస్తుందని దూదేకుల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని మండల కేంద్రంలోని తన పార్టీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా దూదేకుల నాయకులు మాట్లాడుతూ గతంలో ఇటీవల ఇదే సమస్యపై ఎమ్మెల్యేకి వివరించడం జరిగిందని వెంటనే నిధులు వచ్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేయడం అవి వినియోగించలేని కారణంగా నిధులు వెనక్కి తిరిగి మళ్ళి వెళ్లిపోవడం జరిగిందని మరలా మరొక్కసారి నిధులు వచ్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేస్తారని వారు కోరారు.

## 3వ ఇంటర్ కాలేజియేట్ టోర్నీ

విశాలాంధ్ర - డెంకాడ: 2025-26 విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ వాలీ బాల్ పురుషుల జట్టును ఎంపిక చేయడానికి జే.ఎన్.టీ.యు- గురజాడ విశ్వవిద్యాలయం 3వ ఇంటర్-కాలేజియేట్ టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ వాలీ బాల్ పురుషుల జట్టు ఎంపిక ట్రయల్స్‌ను ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు జె.ఎన్.టి.యు గురజాడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విస్సాకోడేటి వెంకట సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి శేఖర్ ఎం.వి.జి.ఆర్ ఈ వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రయల్స్‌ను నిర్వహిస్తున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ వివి సుబ్బారావు మాట్లాడుతూ అన్ని జట్లకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ రకమైన క్రీడా కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తే విశ్వవిద్యాలయం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డిసెంబర్ 10 నుండి డిసెంబర్ 14, 2025 వరకు జె.ఎన్.టి.యు కాకినాడలో జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే జె.ఎన్.టి.యు గురజాడ విశ్వవిద్యాలయ జట్టును ఈ టోర్నమెంట్ నుండి ఉత్తమ ఆట మరియు ప్రతిభ కనపరిచిన వాళ్ళను ఎంపిక చేయబడతుందని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్-ఎం.వి.జి.ఆర్ రామచంద్రరాజు, విశ్వవిద్యాలయ క్రీడా సమన్వయకర్త డా. జి.అప్పల నాయుడు, విశ్వవిద్యాలయ పరిశీలకుడు కె.నాగ రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర - సంతకవిటి/రాజాం: సంతకవిటి మండలం కావలి గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వరరావు అధ్యక్షతన మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు, గ్రామ అభివృద్ధికి విద్యే అసలైన పునాది అని ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించరాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాలు (పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటివి) కల్పనపై ప్రభుత్వాలు ఇంకా దృష్టి సారించాలని కోరారు. దేశంలో పేదరికాన్ని జయించడానికి విద్య ఒక్కటే ప్రధాన మార్గమని, అందుకే తల్లిదండ్రులు పిల్లల చదువును ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు సత్యన్నారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే వేడుకలు వేపాడ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పండగ శోభను సంతరించుకున్నాయి. విద్య - వినోదం సమ్మేళనంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించగా, తల్లిదండ్రులు ఆనందోత్సా హాలతో పాల్గొన్నారు. వేపాడ శివారులోని బక్కు నాయుడుపేట కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ కిరణ్మయి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు ఆకట్టుకునే థింసా నృత్యాలు ప్రదర్శించగా, ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తూ కరాటే విన్యాసాలు చూపించి ప్రేక్షకులను మెప్పించారు. అలాగే ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరుగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ దొగ్గ సత్య వంతుడు, స్థానిక సర్పంచ్ మేలిపాక అర్జునమ్మ, రమణ, ఎంఈఓ వి.బాల భాస్కరరావు తదితరులు మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞానం విలువల దిశగా ఎదగాలని, బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సేనాపతి అప్పారావు, వైసీపీ నాయకులు భోజంకి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెంటాడ: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను అందిస్తున్నాయని మండల టీడీపీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. మెంటాడ మండల కస్తూరిబాయి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా మాట్లాడారు. ఉపాధ్యాయులు సమన్వయంతో, బాధ్యతతో పనిచేస్తే పాఠశాల విద్యా ప్రమాణాలు మరింతగా మెరుగుపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ చిట్టిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు విద్యార్థుల ఎదుగుదలకు ఒక వేదికగా మారాయని చెప్పారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపాధ్యాయులు సమానంగా, సమన్వయంతో పాఠాలు బోధిస్తే పునాది గట్టి పడుతుందని సూచించారు. విద్య విషయంలో సమన్వయ లోపం ఉంటే అభివృద్ధి జరగదని స్పష్టం చేసిన ఆయన, ఉపాధ్యాయునికి సమాజంలో ఉన్న విలువ ప్రత్యేకమైంది అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు గొర్లె ముసలి నాయుడు, ఎర్రి నాయుడు, మాజీ జెడ్పిటిసి ఇంద్రిరా రెడ్డి, రాజగోపాల్, ఎంఫిడిఓ పప్పు సుదర్శన్ డిప్యూటీ యం.పి.డి.ఓ విమల కుమారి, కస్తూరిబాయి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, పెదమేడపల్లి హైస్కూల్ హెచ్.ఎం శ్రీనివాసరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రావు, పూర్వ విద్యార్థులు ఎస్సై వరలక్ష్మి ఏ.సి.టి.ఓ కిలపర్తి త్రినాథ్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం రాజాం మండలం, కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ - టీచర్స్ 3.0 సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ లను పరిశీలించి వారిని అభినందించారు. పాఠశాలలో విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎమ్మెల్యే వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు, నాణ్యమైన చదువుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించేందుకు ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలల విద్యాప్రమాణాలు మెరుగుపరిచేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుమల వెంకట మన్మథరావు, గురవాణ నారాయణ రావు,నంది సూర్య ప్రకాశరావు,విన్నింటి మోహన రావు, దుప్పల పూడి శ్రీను,వంగా వెంకటరావు,మాదుగుల జయరాం , రౌతు వెంకట రమణ,లచ్చుభుక్త కృష్ణమూర్తి, యుపి పోలిరాజు ,మరిపి జగన్ మోహన్, ధనుంజయ, బత్తిన శాంతమ్మ, మజ్జి గణపతి, సిమ్మ జగన్నాథం,సమతం శ్రీను,పెంకి గౌరీశ్వర రావు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు , ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఈఓ దుర్గారావు, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరావు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు చేరే విధంగా విద్యను అందించాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. బుధవారం దత్తిరాజేరు కేజీబీవి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పల నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల పైన దృష్టి సారించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కార్యక్రమాలను ఉపాధ్యాయుల చక్కగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, మహదేవ్ ఫణీంద్ర, వైసీపీ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ స్వామి జ్ఞానానంద 129వ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** మహారాజ స్వయం ప్రతిపత్తి కళాశాల లో శుక్రవారం ప్రొఫెసర్ స్వామి జ్ఞానానంద 129వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి బిలాయ్ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సుధన్వ పాత్ర హాజరు అయ్యాడు అతను ఏ జర్నీ ఇన్ టు మల్టీ మెసెంజర్ ఆస్ట్రోఫిజిక్స్" అనే అంశంపై విషయాలు తెలిపారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మహారాజ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సన్యాసిరాజు మాట్లాడుతూ ప్రొఫెసర్ స్వామి జ్ఞానానందకు డాక్టర్ పి.వి.జి. రాజు కి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలియజేశారు. స్వామి కుటుంబ సభ్యులు అమెరికాకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ భూపతి రామరాజు మాట్లాడుతూ స్వామి యొక్క జీవన శైలి ని విద్యార్థులకు వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాన్సాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ కె.వి.యల్. రాజు మాట్లాడుతూ మాన్సాస్ సంస్థలు స్థాపనలో స్వామి పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. యం. సాంబశివరావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్, జి. ఆనంద్, సీనియర్ అధ్యాపకులు పి. సత్యనారాయణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘంటసాల మన తెలుగు జాతికే గర్వకారణం ...

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** ఘంటసాల గానం రసగంగా ప్రవాహమని ఘంటసాల మన తెలుగు జాతికే గర్వ కారణం అని ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళాతపస్వి ,సామగాన గంధర్వ బిరుదాంకితులు బి.ఎ .నారాయణ పేర్కొన్నారు .ఘంటసాల జయంతిని పురస్కరించుకొని ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో సీతం కళాశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ తెలుగు పాటకు, భావానికి ప్రాధాన్యత ఇచ్చిన అమర గాయకుడు ఘంటసాల అని అభివర్ణించారు. కార్యక్రమాన్ని డాక్టర్ సన్యాసమ్మ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.అనంతరం గురు ప్రసాద్ మాట్లాడుతూ పద్య పఠనానికి, ఘంటసాల ఒక నూతనత్వాన్ని తీసుకువచ్చి, తెలుగు భాషా సౌందర్యాన్ని ఇనుమడింపజేశారని. ఒక పద్యంలోని భాషను, భావాన్ని చెడపకుండా, రాగ స్వరూపాన్ని పరిపూర్ణంగా విస్తరింపజేసి, తన గాన మాధుర్యంతో ఘంటసాల సంగీత ప్రియులను అలరించారని ,తెలుగు జాతి ఔన్నత్యాన్ని, తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఘంటసాలకే చెల్లిందని అన్నారు. ఈ సందర్భంగా బి.ఎ .నారాయణకు సమాఖ్య అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ పూర్వ సభ్యులు కోలగట్ల తమ్మన్న శెట్టి , ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సన్యాసమ్మ , సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు ,వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి లతో కలిసి ఘంటసాల స్మారక పురస్కారాన్ని సముద్రాల గురు ప్రసాద్ ప్రదానం చేశారు .ఈ సందర్భంగా నిర్వహించిన ఘంటసాల సినీ సంగీత విభావరిలో ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ గాయనీ గాయకులు ఉమామహేశ్వరి,కూర్మా రావు,సూర్య ప్రకాష్,నీలిమా రాణి, గిరిజా ప్రసన్న,గణేష్ రెడ్డి తదితరులు తమ పాటలతో ఆద్యంతం అలరించారు .ఈ సమావేశంలో డిమ్స్ రాజు ,గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఏ. శ్రీనివాసరావు, డివి సత్యనారాయణ , న్యాయవాది నాలుగెస్సుల రాజు, కాగుపాటి నారాయణమూర్తి పాల్గొన్నారు.

## ఎగ్ సమ్మిట్ లో పాల్గొన్న కిమిడి..

**విశాలాంధ్ర -చీపురుపల్లి :** గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్ లో నిర్వహిస్తున్న ఎర్త్ సమ్మిట్ 2025 కార్యక్రమంలో శుక్రవారం నాడు విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు.గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సాంకేతికత మరియు ఆర్థిక నూతన పరిష్కారాలపై దృష్టి సారిస్తూ, నాబార్డ్ ఐఏఎమ్ఏఐ తో కలిసి గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న 'ఎర్త్ సమ్మిట్ 2025 - ఎంపవరింగ్ అగ్రికల్చర్, రూరల్ టెక్ %ఢ% హ్యూమానిటీ' లో నాగార్జున పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో 50కి పైగా వినతుల స్వీకరణ

### జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఒక వరం : ఎమ్మెల్యే కొండ్రు

**విశాలాంధ్ర-రాజాం:** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం రాజాం తెదేపా కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. 50కి పైగా వచ్చిన వినతులలో ఎక్కువగా రెవెన్యూ వీధిలైట్లు కాలువలు సీసీ రోడ్లు తదితర సమస్యలపై వినతులు అందినట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో 90శాతం వరకు పూర్తి చేశామన్నారు. ఇప్పటికే రాజాం నియోజక వర్గంలో పెద్ద ఎత్తున పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమం పార్టీ కార్యక్రమంలో నిర్వహించి కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని భరోసా నిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని అన్నారు.అనంతరం రాజాం జి ఎం ఆర్ ఐటీలో శనివారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జీఎంఆర్ఐటి లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం జీఎంఆర్ ఐటీకి వెళ్ళి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళా కు 40కి పైగా గుర్తింపు పొందిన వివిధ కంపెనీల ప్రతినిధులు రానున్నారని, 2600 మంది ఉద్యోగాలకు పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన యువతీ, యువకులు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో సుమల వెంకట మన్మధరావు,గురవాణ నారాయణ రావు,నంది సూర్య ప్రకాశరావు,పిన్నింటి మోహన రావు, దుప్పల పూడి శ్రీను,వంగా వెంకటరావు,మాడుగుల జయరాం , రౌతు వెంకట రమణ,లచ్చుభుక్త కృష్ణమూర్తి, యుపి పోలిరాజు ,మరిపి జగన్ మోహన్, ధనుంజయ, బత్తిన శాంతమ్మ, మజ్జి గణపతి, సిమ్మ జగన్నాథం,సమతం శ్రీను, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని

**విశాలాంధ్ర-గజపతినగరం:** భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి అందరు కృషి అవసరమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని అన్నారు. శుక్రవారం గజపతినగరంలో ఓ బి సి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దొగ దేవుడు బాబును ఆమె పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఇంతటి పదవి ఇచ్చిన దేవుడు బాబుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం ఓ బి సి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన దేవుడు బాబు మాట్లాడుతూ ఇంతటి పదవి కట్టబెట్టిన రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని కి, జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ కు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ప్రతిష్టత కోసం పనిచేస్తా నని, కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను ప్రజలకు గ్రామాల్లోకి తీసుకొని వెళ్లి వారికి అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం బిజెపి మండల అధ్యక్షులు భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, పార్టీ నాయకులు పొగిరి గౌరీ, కే తవుడు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచుదాం..

**విశాలాంధ్ర -శృంగవరపుకోట (రూరల్) :** మండలంలో ముషిడిపల్లి గ్రామములో ఏ.వి.యన్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (యన్.యస్.యస్.) ఆధ్వర్యంలో సేవా శిబిరం ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించబోయే ఈ కార్యక్రమాల వివరాలను ప్రోగ్రాం అధికారి చిలుకూరి ఈశ్వరరావు వివరించారు. పర్యావరణ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జియో వ్యవస్థాపకుడు, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ కాలుష్య నివారణకు చెట్లు తోడ్పడతాయి. పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచుదాం అన్నారు. అడవుల నరికివేతను నిలువరిద్దాం, సామాజిక అడవులు పెంచే బాధ్యతను అందరమూ చేపడదాం అన్నారు. సదస్సు అనంతరం ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.వో. బి.కె.నాయుడు, సచివాలయం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పనులు పరిశీలన

**విశాలాంధ్ర-గుర్ల:** మండలంలో గుర్ల గ్రామంలో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులను జిల్లా అధికారి బృందం శుక్రవారం పరిశీలించారు. జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు నీటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరిశీలనలో సీఈఓ సత్యనారాయణ, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ కవిత, ఎఈ సత్యం, సర్పంచ్ ప్రతినిధి ప్రసాద్,ఎంపీటీసీ సీతారాం పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆయా రంగాల్లో ప్రోత్సహించాలి

### ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** పట్టణం లో జిల్లా పరిషత్ (కస్పా) ఉన్నత పాఠశాలలో డిసెంబరు 5న నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - నేటి విద్యార్థులే రేపటి సమాజానికి పునాదులన్నారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి, ఆయారంగాల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చెయ్యాలన్నారు. ప్రభుత్వం మంచి ఆలోచనతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించిం దన్నారు. ఇలాంటి సమావేశాలు పిల్లల్లో నైతికతను పెంచేందుకు, చదువులో వారి ప్రగతిని తెలుసుకొనేందుకు, సన్మార్గంలో పెట్టేందుకు, క్రమశిక్షణ పెంచేందుకు చాలా ఉపయోగపడతాయన్నారు. మైనరు విద్యార్థులు అవగాహన లేని కారణంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన ఉంటే మోసగాళ్ళు చెప్పే మాయమాటలు వినకుండా ఉంటారన్నారు. విద్యార్థినులను ప్రస్తుతం జరుగుతున్న విషయాలు, మోసాలపట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తే వారు మానసికంగా దృఢత్వాన్ని పొందుతారన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీకి మంచి ప్రాధాన్యత వస్తుందని, విశాఖపట్నంలో ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్తోపాటు, చాలా ఇండస్ట్రీస్ వస్తున్నాయని, విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. వాహనం నడిపే సమయంలో మీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించే విధంగా చూడాలన్నారు. డిజిటల్ అరెస్టు, సైబరు నేరాలు పట్ల అవగాహన పెంచుకొని, మీ ప్రాంతంలో ఉండే పెద్దలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. అనంతరం, పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషనును జిల్లా ఎస్పీ తిలకించి, విద్యార్థుల ప్రతిభకు పెన్నులను బహుమతులుగా అందజేసారు. కార్యక్రమంలో కస్పా హైస్కూలు హెచ్.ఎం. విశాలాక్షి, 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాస రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్, అక్కివరం మెగా పీటీఎం లో ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-డెంకాడ:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఐడిపిలుపు: వికసిత్ ఆంధ్రకు మలుపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్యావేత్త లోకం నాగ మాధవి డెంకాడ మండలం, అక్కివరం లోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ లో గురువారం నాడు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాదు, విలువలు, నైపుణ్యాలు కూడా అందించాలి. ఈ సమావేశంలో విద్యార్థుల పరీక్షా ఫలితాలు మరియు వారి ప్రగతి నివేదికలను ఎమ్మెల్యే గారు తల్లిదండ్రులకు అందజేసి, పిల్లల విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముఖాముఖిగా చర్చించి, పిల్లల వ్యక్తిగత సమస్యలు, విద్యా ప్రమాణాల పెంపు వంటి అంశాలపైచర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య గ్రామ సర్పంచ్ కంది కిరణ్ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ముఖ్యం : ఎస్సై

**విశాలాంధ్ర-లక్కవరపుకోట:** విద్యార్థుల విద్యకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా ముఖ్యమని ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఏ వేణుగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల జరిగిన సమావేశమునకు విచ్చేసిన సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులు సాధించాలి అంటే ప్రతి ఒక్క తల్లి తండ్రి విద్యార్థులను క్రమశిక్షణగా పెంచి విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పేరెంట్స్ మీటింగ్..



**విశాలాంధ్ర-చీపురుపల్లి :** చీపురుపల్లి మండలంలోని పలు పాఠశాలలో శుక్రవారం నాడు పేరెంట్స్ మీటింగ్లను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాలలతో పాటు మెట్టపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, కమిటీ చైర్మన్ గవిడి సురేష్, గురుకుల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ రాణి శ్రీ, మెట్టపల్లి పాఠశాలలో ఎంఈఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొని సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాలలో పలు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్....

### ఎమ్మెల్యే బేబీ నాయన

**విశాలాంధ్ర-బాడంగి:** విద్యార్థులంతా బాగా చదువుకుని తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాగా కష్టపడి చదివిన వారు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు నిధులను ఖర్చు పెడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని లక్ష్యంతో అందరికీ తల్లికి వందనం పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులంతా పిల్లల్ని విధిగా పాఠశాలలకు పంపించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబు ,ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, సర్పంచ్ కంది రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, విద్యార్థులు తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమిడి ప్రజాపరిషత్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ డే

**విశాలాంధ్ర- శృంగవరపు కోట(రూరల్):** తిమిడి గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ హై స్కూల్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ , రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సమిష్టి కృషి తో రాష్ట్రము లో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు, ఎంతో రుచి కరమైన బోజన సదుపాయాలు, విద్యార్థులు చదువుకోవటానికి ఉపయోగపడే అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని కావున ఈ గొప్ప అవకాశాన్ని పిల్లలు అందరూ వినుయోగించుకొని బాగా చదువుకొని తల్లి తండ్రులకి గ్రామనికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే పిల్లల తల్లి తండ్రులకి పలు సూచనలు, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగర్తలు తెలిపారు ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, తిమిడి గ్రామ సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, స్కూల్ చైర్మన్ వబ్బిన శంకర్ ఎంపీటీసీ పదాల ధర్మారావు, లాయర్ ప్రకాశరావు, వబ్బిన సన్యాసినాయుడు, వబ్బిన సతీష్ గ్రామ పెద్దలు మరియు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్.కోటలో మెగా పేరెంట్స్ డే వేడుకలు...



**విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) :** మండలంలో డా. వరలక్ష్మి సీబీఎస్ఈ స్కూల్‌లో మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యా పరిణామం సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు గురువుల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మి కొలవర్తి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ మెగా పిటిఎం లో ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి, తరగతి గదిలో ప్రవర్తన, చదువు పట్ల చూపుతున్న శ్రద్ధ వంటి అంశాలపై విపులంగా వివరించారు. తల్లిదండ్రులు కూడా ఎంతో ఉత్సాహంతో తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్.వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు గురువుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మెరకముడిదాంలో... ఘనంగా మెగా పేటియం

**విశాలాంధ్ర-మెరకముడిదాం :** మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ స్కూల్లో నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 జరిగింది. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తహసిల్దార్ సులోచనరాణి, విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, పాల్గొన్నారు. ప్రిన్సిపల్ గౌష్యా బేగం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. పిల్లల పురోగతిపై తరచూ సమాచారం ఇవ్వాలని కోరుకున్నారు స్లో లెర్నర్స్ గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ..

**విశాలాంధ్ర-గరివిడి:** కొండపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించడంతో కార్యక్రమం ప్రత్యేక కట్టుదిట్టమైన వాతావరణంలో సాగింది.

కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి 2 డి. అప్పన్న గారు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా మైదానం, మరియు ఇతర మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తాము అని తెలిపారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ.వి.ఏ.ఎస్.ఎన్. శర్మ గారు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పాఠశాల ప్రగతి, విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ఫలితాలు మరియు రాబోయే కార్యాచరణల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమం ముగింపులో హాజరైన వారందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా భోజనం అందించగా, సమావేశం విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వము విద్యాభివృద్ధికి పెద్దపీట : టీడీపీ



**విశాలాంధ్ర-రామభద్రపురం:** విద్యాభివృద్ధికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో హైస్కూల్లో మెగా పేరెంట్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల కొరకు ప్రభుత్వము పుస్తకాలు యూనిఫారము, బూట్లు, నోట్ పుస్తకాలు, వంటి వి ఉచితంగా అందజేస్తుందని అన్నారు. అలాగే విద్యాభివృద్ధి కొరకు అనేక రాయితీలు ఇస్తుందని తెలిపారు. అలాగే విద్యార్థుల కొరకు తల్లికి వందనము మధ్యాహ్నం భోజనం ఇలాంటి పథకాలు కూడా అందజేస్తుందని తెలిపారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అదరూ విద్యార్థులకు మంచి విద్య బోధిస్తే భవిష్యత్తులో గురువులను తలుచుకొని ఆనందిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే లో పాల్గొన్న జనసేన మండల అధ్యక్షుడు జలపాల అప్పుడు దొర



**విశాలాంధ్ర-పూసపాటిరేగ :** పూసపాటిరేగ మండలంలోని అన్ని పాఠశాల ల్లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జలపారి అప్పడుదొర (శివ) పూసపాటిరేగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు తన సొంత గ్రామమైన కనిమెట్ట పంచాయితీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బోధనా సిబ్బందికి ఈ సమావేశం యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ఎగ్జిబిషన్లను పరిశీలించి వారిని అభినందించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల చదువు గురించి తరచూ ఆరా తీయాలని, పాఠశాల స్థితిగతులు పర్యవేక్షించాలని సూచించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పార్వతీపురం మన్యం జిల్లాలోని భామిని మండలం మోడల్ పాఠశాలలో పాల్గొనడం, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని శారదా జిల్లా పరిషత్ పాఠశాలలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వం ఈ కార్యక్రమంపై చూపుతున్న నిబద్ధత స్పష్టమైంది. సమావేశం అనంతరం పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. కూటమి నాయకులు జలపారి శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు, ఉక్కుడు తవుడు, డొప్ప జోగులు, ఎస్ఎంసి చైర్మన్ పైల సిమ్మన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుర్ల కేజీబీవీలో జరిగిన మెగా పేరెంట్స్




**విశాలాంధ్ర-గుర్ల:** టీచర్స్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు అధునాతన బోధనా పద్ధతులను అందిస్తూ నవశకానికి నాంది పలికిందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఎంతగానో అవసరమని, అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వ పాలన పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేశారని యువనేత రామ మల్లిక్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా గజపతినగరం ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ ఎన్నికలు

**విశాలాంధ్ర-గజపతినగరం:** గజపతి నగరం ఆంధ్ర ప్రదేశ్ గజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు శుక్రవారం గజపతినగరం ఎన్జీవో హెూం నందు జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారి జె. విక్టర్, సహాయ ఎన్నికల అధికారి ఏ. ప్రవీణ్ కుమారులు ప్రకటించారు. నూతన ప్రెసిడెంట్ గా ఎం. పైడన్న (మెడికల్) అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె. స్వామి కుమార్ (మెడికల్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. సంతోష్ కుమార్ (పి ఆర్) టి. గోవిందరాజు (మెడికల్) పి. అశోక్ కుమార్ (జి ఎస్ డబ్ల్యూ ఎస్) పి . నందిని (మహిళా ఉపాధ్యక్షురాలు) ట్రెజరీ, కార్యదర్శి గా మంత్రి రమణ (పి ఆర్) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి. త్రినాధ్ వర్మ (పి ఆర్) జాయింట్ సెక్రెటరీ లుగా ఎం. హరీష్ (జి ఎస్ డబ్ల్యూ ఎస్) పి. పద్మ కుమారి (జి ఎస్ డబ్ల్యూ ఎస్) ఆర్. సంతోష్ కుమార్ (వ్యవసాయ శాఖ) వై. శకుంత లమ్మ (ఐసిడిఎస్) కోశాధికారిగా జె. వి. అప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జి. సత్యవతి, బి. సుగుణమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఎం. శ్రీనివాస రావు వ్యవహరించారు. ముఖ్యంగా హాజరైన మహిళా ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో విజయ నగరం జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు టి. శ్రీధర్ బాబు, కార్యదర్శి ఏ. సురేష్ పార్వతీపురం మన్యం జిల్లా అడ్ కమిటీ చైర్మన్ జి వి ఆర్ ఎస్ కిషోర్ లు పాల్గొన్నారు లు పాల్గొన్నారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పీఆర్సి మంజూరు చేయాలని, ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ బత్యాలు క్లియర్ చేయాలని జి ఎస్ డబ్ల్యూ ఎస్ కు నోషనల్ ఇంక్రిమెంట్ ఈ హెచ్ ఎస్ లు లో లోపాలు ఇతర సమస్యలపై నిరంతరం సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ విద్యాసాగర్, కామ్రేడ్ డివి రమణ ఆదేశం లు ప్రకారం ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి విజయనగరం పట్టణ అధ్యక్షులు వై. ఆనంద్ కుమార్ యూనిట్ అధ్యక్షులు జిల్లా ట్రెజరీ నాయకులు సురేష్ కుమార్, పార్వతీపురం తాలూకా యూనిట్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసు పథకాలను ప్రజలకు చేరువ చేయాలి



**విశాలాంధ్ర-మెంటాడ :** పోస్ట్ ఆఫీసు పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు. మండలంలోని చల్లపేట సబ్ పోస్ట్ ఆఫీసు వద్ద మెంటాడ,చల్లపేట సబ్ పోస్టాఫీసుల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు,భీమా పథకాలు చేయాలని ,ముఖ్యంగా ఆక్సిడెంట్ పాలసీ మీద ప్రత్యేకమైన అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్స్ సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల జోలికి పోవొద్దు...

**విశాలాంధ్ర-తెర్లాం:** మండలం లో స్థానిక పోలీసు స్టేషన్ పరిధి లో ఉన్న పెరుమాలి ఆదర్శ పాఠశాల హైస్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాలు, డ్రగ్స్ పై "సే నొ టు డ్రగ్స్" పేరు తో అవగాహన కార్యక్రమం శుక్రవారం పెరుమాలి జంక్షన్ నుంచి సైకిల్ ర్యాలి బొబ్బిలి సి ఐ నారాయణరావు , తెర్లాం ఎస్ ఐ సాగర్ బాబు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సి ఐ మాట్లాడుతూ యువత ఈ డ్రగ్స్ కు మానసికం గా అలవాటు పడుతున్నారు అని, ఈ అలవాటు వారి జీవితాన్ని చాలా దెబ్బతీస్తుందని , అలాగే వారి ఆరోగ్యం కూడా దెబ్బతినేలా చేస్తుంది అని తెలిపారు. యువత అనేది తరువాత తరముకు ఉపయోగకరం అని అలాంటిది ఈ డ్రగ్స్ , మాదకద్రవ్యాలు బారిన పడి భవిష్యత్ ను పాడుచేసుకోవద్దని సి ఐ నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ అధికారి త్రినాధరావు , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి అప్పచ్చిరాజు , వైస్ ఎం పి పి ప్రతినిధి అప్పలరాజు , గ్రామం లో పెద్దలు పాల్గొన్నారు..

## కస్తూర్బా స్కూల్‌కు కోట్ల రఘు వరాల జల్లు

### పదివేల రూపాయల విలువైన కుట్టు మిషన్ అందజేత

### విద్యార్థుల కోసం ఎంత ఖర్చైనా సిద్ధమనని ప్రకటన

**విశాలాంధ్ర-పూసపాటిరేగ:** మెగా పేరెంట్స్ డే సందర్భంగా పూసపాటిరేగ కస్తూర్బా స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలకు ఫ్యాషన్ డిజైన్ నేర్చుకునేందుకు కుట్టు మిషన్ అవసరమని తెలుసుకున్న కొవ్వాడ సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు పదివేల రూపాయలు వెచ్చించి కుట్టు మిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని, దాని కోసం ఎంత ఖర్చైనా తన సొంత నిధులు వినియోగించేందుకు తాను ముందు ఉటానని ప్రకటించారు. త్వరలో ఇంటర్మీడియట్ చదువుతున్న 80 మంది విద్యార్థులకు స్టడీ టేబుల్లు, అందజేస్తానని తెలిపారు. స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకముందు బాల్యవివాహాలకు ఎవ్వరూ అంగీకరించరాదని, అలాంటి ప్రయత్నాలు కనిపించిన వెంటనే టీచర్లకు, తనకు, ఏ పోలీస్ సిబ్బందికైనా లేదా 100 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని సూచించారు. బ్యాడ్ టచ్ నుంచి బయటపడే పద్ధతులను విద్యార్థులు ప్రదర్శించిన విధానం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో ఒక లెటర్‌బాక్స్ ఏర్పాటు చేసి, ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితులు వస్తే అందులో రాయించి వదిలేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జమ్మిరాజు, దుర్గ, మండల అధికారులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు

## స్క్రబ్ టైఫాస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించండి

### మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

**విశాలాంధ్ర-బొబ్బిలి :** పట్టణం లో వివిధ వార్డులో గల ప్రజలకు స్క్రాబ్ టైఫాస్ వ్యాధిపై సంబంధిత సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశించారు. సచివాలయాల హెల్త్ సెక్రటరీలు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు మరియు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలతో స్క్రబ్ టైఫాస్ వ్యాధిపై సమీక్ష సమావేశం మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి నిర్వహించారు. ఈ వ్యాధి లక్షణాల గురించి వివరిస్తూ "మైట్స్" అనే చిన్న పురుగు కుట్టడం ద్వారా వచ్చే జ్వరం అని తెలియజేశారు. ఈ వ్యాధి సోకినప్పుడు అకస్మాత్తుగా అధిక జ్వరం రావడం, తలనొప్పి ఎక్కువగా రావడం, శరీరంలో నొప్పులు ఎక్కువగా అలసట రావటం, కళ్ళలో ఎరుపు రంగు రావడం, దగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయని తెలియజేశారు. ఈ పురుగు ఎక్కువగా పశువులను పెంచే చోట ఉంటుంది కనుక పశువులను పెంచేవారు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ హెల్త్ సెక్రటరీలు పశువులు పెంపకం దారులు ఉన్నచోట ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. హెల్త్ సెక్రటరీలు ఇంటింటి జ్వరాల సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతిరోజు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా కాలువలు డీసిల్టేషన్ చేయించాలని, ఖాళీ స్థలంలలో చెత్తలు వేయకుండా చూడాలని, గార్బేజ్ వల్ల వలనరబుల్ పాయింట్లు క్లియర్ చేయించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయాల హెల్త్ సెక్రటరీలు, వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, పర్యావరణ ఇంజనీరు మరియు సంఘవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ ట్రస్టు సేవలు దివ్యాంగులకు వరం..

### రాజకీయాల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తాం

### హోంమంత్రి అనిత

**విశాలాంధ్ర-కొత్తవలస :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం దివ్యాంగుల సేవలో తరించారు. విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, మంగళపాలెం గ్రామంలోని శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రిని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామిలతో కలిసి హెూం మంత్రి అనిత సందర్శించారు. ముందుగా పోలీసుశాఖ వందన సమర్పణ నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు, గ్రామపెద్దలు మంత్రికి పుష్పగుచ్చాలను అందజేసి, పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. హస్పటల్లో ఆపరేషన్ దియేటర్, ఐసియూ, పలు వార్డులను మంత్రి పరిశీలించారు. ట్రస్ట్ ప్రాంగణంలోని కృత్రిమ అవయవ తయారీ కేంద్రాన్ని మంత్రి అనిత సందర్శించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని దివ్యాంగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈరోజు ఓమంచి కార్యక్రమంలో పాల్గొన్నానంటూ ఉద్వేగభరితంగా చెప్పారు. దివ్యాంగులకు సేవచేయడం అదృష్టమని, దేవాలయం లాంటి మంచి ప్రాంతానికి రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. మారుమూల ప్రాంతంలో 26ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా నిస్వార్ధంగా సేవలందిస్తూ విశేష ఆదరణ పొందిన ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబును అభినందించారు. దివ్యాంగులు అధైర్యపడకుండా.. ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు పట్టుదలతో దేన్నైనా సాధించగల మానసికస్థైర్యం ఎక్కువుగా ఉంటుందన్నారు. నేటి సమాజంలో చిన్నపాటి సేవ చేసి.. కటౌట్ వేయించి.. ప్రకటనలు గుప్పించే వారు న్నారని, అటువంటిది ఇంతసేవ చేస్తున్నా నిరాడంభరంగా ఉన్న జగదీష్ నిజంగా దివ్యాంగుల కోసం దేవుడు పంపిన దూత అంటూ మంత్రి ప్రశంసించారు. మానవత్వం చచ్చిపోతే-ప్రపంచ మనుగడ ఉండదని, ఇటువంటి సేవల ద్వారా మానవత్వం మరింత పరిమళిస్తుందని ఆమె పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నిర?యంతో విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని, త్వరలో రాజకీయాల్లోనూ దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే దిశగా అధినేత చంద్రబాబు కృషిచేస్తున్నారని మంత్రి తెలిపారు. పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు, పేదలకు దుప్పట్లు, చీరలు మంత్రి అనిత, ఎమ్మెల్యే కోళ్ల లలితకూమారి చేతులమీదుగా పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ, విశాఖపట్నం డిప్యూటి మేయర్ గోవిందరావు, టీడిపి నాయకులు ఇందుకూరి సుధారాజు, కోళ్ళ శ్రీను, కొరుపోలు అప్పారావు, గొంప ఉమేష్, జనసేన నాయకులు గొరపల్లి రవికుమార్, వి.యు.ఎం.సి, గురుదేవ హాస్పటల్స్ సిఈఓలు డాక్టర్ త్రిపాటి, డాక్టర్ అచ్యుతరామయ్య, ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఫణీంద్ర, గ్రామ పెద్దలు, వివిధ జిల్లాల నుంచి దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలోని కోర్టు కాంప్లెక్సులలో వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ కోసం ధరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత

**విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్:** విజయనగరం జిల్లాలోని వివిధ కోర్టు కాంప్లెక్సులలో ఆధునిక పద్ధతులు, పరికరాలు ఉపయోగించి వాష్‌రూమ్‌లను శుభ్రం చేయడానికి వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ కోసం సీల్డ్ టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఒక ప్రకటనలో తెలిపారు. పని పరిధిలో 178 వాష్ రూమ్ లు 18 మంది క్లీనింగ్ సిబ్బందిని కేటాయించాలి. వీటితో పాటు కొనసాగుతున్న నిర్మాణాల కారణంగా పెరిగే వాష్‌రూమ్‌లు కూడా చేర్చబడతాయి. కాంట్రాక్ట్ కాలం ఒక సంవత్సరం. శ్రమశక్తి అవసరం, సగటున, ప్రతి పది వాష్‌రూమ్‌లకు ఒక క్లీనింగ్ సిబ్బందిని కేటాయించాలి. దీని ప్రకారం, నిర్వహణలో ఉన్న వాష్‌రూమ్‌ల యొక్క తుది సంఖ్యను బట్టి అవసరమైన మొత్తం సిబ్బంది సంఖ్య మారుతుందని ఆమె వివరించారు. విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, శృంగవరపుకోట, సాలూరు, కురుపాం కోర్టు కాంప్లెక్స లలో 178 వాష్ రూములకు 18 మంది సిబ్బందిని కేటాయించవలసి వుంటుందని, ఆసక్తి, అర్హత కలిగిన బిడ్డర్లు తమ సీల్డ్ కొటేషన్లను, వారి కాంప్లెక్స్ రికార్డుతో (ఏమైనా ఉంటే) కలిపి, ఈ నెల 15న సాయంత్రం 5.00 గంటలలోపు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి, విజయనగరం వారికి సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. నిరీ?త సమయం తర్వాత అందిన కొటేషన్లను పరిగణలోకి తీసుకోవడం జరగదని బిడ్డర్లు పనిదినాలలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య కోర్టు ప్రాంగణాలను పరిశీలించవచ్చునని తెలిపారు. టెండర్లను హైకోర్టు ఆమోదం తర్వాతే వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ అమలులోకి వస్తుందన్నారు.

## స్క్రబ్ టైఫస్ పై అవగాహన

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** స్క్రబ్ టైఫస్ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు మీటింగ్ హాల్ నందు జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యంతో సమావేశము ఏర్పాటు చేసి అందులో ప్రస్తుతం జిల్లాలో భయపెడుతున్నటువంటి స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి పై అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క వ్యాధి ఎలా సోకుతుంది దీని యొక్క లక్షణాలు తీసుకోవలసిన నివారణ చర్యలుతెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగులకు భయాందోళనకు గురి చేయవద్దని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి అవగాహన అందరికీ కలిగి ఉండేలా చూడాలన్నారు. ఈ వ్యాధిపై ప్రైవేటు ఆసుపత్రిలో ఎవరు నిర్ధారణ చేయరాదన్నారు. దయాగ్నటిక్ సెంటర్లలో వ్యాధికి సంబంధించి పాజిటివ్ వచ్చిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. వెంటనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ల్యాబ్ లకు దీని యొక్కనోమ నాలు పంపాలన్నారు. ఈ వ్యాధిపై ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎవరు ప్రవర్తించవద్దన్నారు ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిలు మోసపూరిత మాటలు వినరాదు : టూటౌన్ సిఐ శ్రీనివాస్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** విద్యార్థినిలు మోసపూరిత మాటలు వినరాదని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం పట్టణంలోని బాబా మెట్టలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి టూ టౌన్ సీఐ శ్రీనివాస్ విద్యార్థులు , టీచర్స్ కు అనేక సూచనలు చేశారు. విద్యార్థినిలు మోసపూరిత మాటలు విని తమ జీవితాలను పోగొట్టుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా చెడుగా ప్రవర్తించిన ,బ్యాడ్ టచ్ చేసిన తల్లిదండ్రులు, టీచర్స్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలన్నారు.పురుషులతో సమానంగా ఎన్నో ఉన్నత లక్ష్యాలను సాధించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని అత్యుత్తమ విజయాలు సాధించేందుకు చిన్ననాటి నుండే ప్రయత్నం చేయాలన్నారు. ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకుపేరుతీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళలకు ఎటువంటి సమస్య ఎదురైనా తనను నేరుగా కలవచ్చునన్నారు.

## విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం పై ఆరా

### డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసపాణి

**విశాలాంధ్ర-గజపతినగరం:** స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం జరుగుతున్న జిల్లా స్థాయి విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి హాజరై ముందుగా మూడు రోజులపాటు జరుగుతున్న విజన్ బిల్డింగ్ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను గ్రామ సంఘం అధ్యక్షులు మరియు సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతి సభ్యురాలు వారి అభివృద్ధి వారి కుటుంబ అభివృద్ధి మరియు వారి సంఘం అభివృద్ధి గ్రామ మరియు గ్రామ సంఘం అభివృద్ధి చేయుటకు ఏ రకమైన టు వంటి అవసరాలు గూర్చి ప్రణాళికలు తయారు చేయాలని ఆ విధంగా తయారుచేసిన ప్రణాళికలను అవసరమైన ప్రాధాన్యతలో అమలు చేయాలని తద్వారా వారి కుటుంబ జీవనోపాధి పెరిగి అభివృద్ధి చెందాలని అందు నిమిత్తమే ఈ రకమైనటువంటి ప్రణాళిక ల చేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం జెండర్ లింగ వివక్షత అంశంపై మహిళలందరితో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం బ్యాంక్ లింకేజీ లక్ష్మనాయుడు, ఏజీఎం శ్రీనిధి చిట్టిబాబు, ఏపీఎంలు పి నారాయణ రావు, వి విశ్వేశ్వరరావు, ఎల్ పద్మ, పి శేషగిరిరావు ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలు, అకౌంటెంట్లు, వివో ఏలు, వివోలు పాల్గొన్నారు. అనంతరం పురిటి పెంట గ్రామంలో గల ఇందిరా స్వయం సహాయక సంఘం సమావేశం కుహాజరైనారు. సభ్యులు మీటింగ్ జరుపుకునే విధానమును పరిశీలించారు. వారితో మాట్లాడుతూ వారు ఏ విధంగా సమావేశం జరుపుకుంటున్నారు, పొదుపులు, అంతర్గత అప్పులు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి మరియు ఇతర అప్పులు వారి అవసరాల నిమిత్తం ప్రాధాన్యత క్రమంలో ఎన్సీపీ ద్వారా ఏ విధంగా తీసుకొని ఆస్తులు కొనుగోలు చేసుకుని వారి జీవనోపాధి మెరుగుపరచుకుంటున్నారు చర్చించడం జరిగింది. అనంతరం ఆ సంఘ సమావేశాలు పరిశీలించి ఆ ఎస్ హెచ్ జి ను అభినందించడం జరిగింది.

## ఎస్బీఐ ఇన్సూరెన్స్ క్లబ్ సభ్యులకు సత్కారం

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** ఎస్బీఐ అమలు చేస్తొన్న బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మేనేజర్ సత్య కుమార్ అన్నారు. శుక్రవారం ఇక్కడ జగన్నాద కన్వెన్షన్ లో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ అనీల్ కుమార్ ప్రసంగిస్తూ ఉత్తమ సేవ అందించే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంబెర్ గుగ్గిలపు లావణ్య దంపతులను శాలువతో సత్కరించారు.

## రాజాంలో వైసీపీ నాయకులతో భేటీ

### కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం

### జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విశాలాంధ్ర-రాజాం :** రాజాం టౌన్‌లోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నేతల భేటీ, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ పార్లమెంట్ రాష్ట్ర పిఎసి సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, రాజాం నియోజకవర్గ ఇంచార్జి డా. తలే రాజేష్, నియోజకవర్గ పరిశీలకులు కే.వి. సూర్యనారాయణ రాజు (పులిరాజు), జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. "కోటి సంతకాల సేకరణ అనేది ప్రజా ఉద్యమం. వైఎస్సార్ లాంటి ప్రజానాయకుడే ఆరోగ్య శ్రీ ద్వారా దేశానికి ఆదర్శంగా నిలిచారు. అలాంటి ప్రభుత్వ వైద్య సేవలను ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ చేయాలనుకోవడం ప్రజలే వ్యతిరేకిస్తున్నారు."

## గరివిడిలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర- గరివిడి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మీసాల విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు పురోగతి, గ్రామాల సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సమావేశానికి విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరై సర్వసభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాలకు చేరువలో ఉన్న ప్రభుత్వ పథకాలను వేగవంతంగా అమలు చేసి, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, అభివృద్ధి పనుల పర్యవేక్షణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి కోసం ప్రజాప్రతినిధులు తమ పాత్రను చురుకుగా కొనసాగించాలని కోరారు.సమావేశానికి ఇద్దరు ఉపాధ్యక్షులు, మండల ప్రాదేశిక సభ్యులు, వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, గరివిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆర్. రామారావు, సర్పంచులు హాజరై గ్రామాల వారీగా ప్రగతి నివేదికలను వివరించారు. రహదారులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, విద్యా సదుపాయాలు, వ్యవసాయ వ్యవహారాలు వంటి అంశాలు చర్చకు వచ్చాయి.అధికారుల వర్గం నుండి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో. సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ శ్రీ సి.హెచ్. బంగార్రాజు సహా అన్ని విభాగాల అధికారులు హాజరై తమకు సంబంధించిన ప్రతి గ్రామంలోని పని స్థితిని వివరించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని వారు భరోసా ఇచ్చారు.సమావేశం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అనుకూల వాతావరణంలో సాగి, ప్రజలకు మరింత మంచి సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి నిరంతర కృషి చేయాలని నిర?యం తీసుకుంది.

## కోటి సంతకాల కార్యక్రమానికి అపూర్వస్పందన

### -ఈనెల 10న ముగింపు కార్యక్రమం

### -16న గవర్నర్ కు అందజేత

### వైసీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** కూటమి ప్రభుత్వం వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చిందని, ఈనెల 10న అన్ని నియోజకవర్గాల్లో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 16న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కోటి సంతకాల పత్రాలను గవర్నర్ కు అందజేస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు సోమవారం ధర్మపురి వద్ద గల తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడటం బాధాకరమన్నారు. దీనివల్ల అనేకమంది పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్య వైద్యం ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని రాజ్యాంగం లోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరచడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వైద్యవిద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆశించిన దానికన్నా ఎక్కువగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఈనెల 10వ తేదీన నియోజకవర్గస్థాయిలో ముగింపు కార్యక్రమాన్ని ప్రజలందరికీ తెలిసేలా చేయాలన్నారు. 13న జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజలంతా కూటమి ప్రభుత్వ హామీలు నమ్మి మోసపోయారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఏ కార్యక్రమానికైనా ప్రజల నుంచి విశేష స్పందన రావడం అభినందనీయమన్నారు. కోటి సంతకాల కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు నెక్కల నాయుడు బాబు, కె వి సత్యనారాయణ రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్, అల్లాడ సత్యనారాయణమూర్తి తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సంఘాలు ఐక్యంగా సామాజిక బాధ్యతలు నెరవేర్చాలి : ఏపీఎం ఎన్ అప్పలనాయుడు

**విశాలాంధ్ర-చీపురుపల్లి :** మండలంలోని గ్రామ ఐక్య సంఘాలన్నీ గ్రామాల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని చీపురుపల్లి వెలుగు ఏపిఎం ఎన్ అప్పలనాయుడు కోరారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయం లో విజన్ బిల్డింగ్ పైన చివరి రోజు శిక్షణ కార్యక్రమం ముగిసింది.ప్రధానంగా మహిళా సంఘాల సభ్యులు వారి యొక్క చిన్న చిన్న సంఘాలలోనూ గ్రామ సంఘాలలోనూ రాబోయే ఐదు సంవత్సరాలకు సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని శిక్షణ కాలంలో వివరించమన్నారు..ప్రధానంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి కలలు కని, వాటిని సాకారం చేసుకువాడానికి అవసరం అయిన సూచికలు, వ్యూహాలు, ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవడం శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు.విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, వ్యవసాయం ,సుస్థిర జీవనోపాదులు, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పులు, సామాజిక భద్రత ,సామర్ధ్యల పెంపుదల వంటి అంశాల పైన మూడు రోజులు పాటు శిక్షణాకాలంలో సభ్యులకు వివరించడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి తయారుచేసిన ప్రణాళికలను డిఆర్డిఏ ద్వారా సర్కో ఎన్.ఆర్.ఎల్.ఎమ్ వారికి ప్రతిపాదన పంపించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం డీపీఎం మాట్లాడుతూ మండలంలో 15 గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం చేయడానికి సర్వే చేయమని, సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన వివరించారు.. మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయుటకు అవసరం అయిన సహకారం అందించడం జరుగుతుంది అని ఆమె సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి సి లు, వివో ఏ లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.